గార్మెంట్స్ మేనేజర్‌కు సమ్మె నోటీసును అందజేస్తున్న నాయకులు

‘శ్రీరామిరెడ్డి’ కార్మికుల సమస్యలు పట్టవా..?

అంబేద్కర్ విగ్రహం వద్ద పాదయాత్రలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు

పాదయాత్రలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు

ప్రజాశక్తి - కళ్యాణదుర్గం టౌన్

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికుల సమస్యలు పాలకులకు, అధికారులకు పట్టవా అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు ప్రశ్నించారు. శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు నెలల తరబడి అందాల్సిన వేతనాలపై 87 రోజులుగా సమ్మె చేస్తున్న పాలకులు, అధికారులు ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు. దీనిని నిరసిస్తూ బుధవారం కళ్యాణదుర్గం నుంచి కలెక్టరేట్ వరకు కార్మికులు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజలు, సర్పంచులు, ఎంపీటీసీల మద్దతుతో పాదయాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం పాదయాత్ర చేస్తుంటే పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ముందుగానే పోలీసుల అనుమతి కోరిన పట్టించుకోలేదని ఉదయం నుంచి పాదయాత్రకు అనుమతి విషయంలో డీఎస్పీ రవిబాబుతో చర్చించిన ఫలితంలేదని మండిపడ్డారు. పోలీసులు అనుమతులు ఇవ్వకపోయిన పాదయాత్రను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి పాదయాత్రను మొదలు పెట్టగానే వైసిపి ట్రేడ్‌యూనియన్ నాయకులు ప్రకాష్, వైఎస్ఆర్‌సీపీ కన్వీనర్లు గోళ్ల సూరి, పాలబండ్ల చంద్రశేఖర్, మున్సిపాలిటీ నాయకుడు మురళి, ఎంఆర్‌పీఎస్ నాయకుడు గురుమూర్తి, కాంగ్రెస్ నాయకులు కొలిమి దాదాపీర, ఈశ్వర్‌ప్రసాద్, బోయ నాగరాజు, యువరాజ్యం అధ్యక్షుడు లాయర్ అలెగ్జాండర్లు పాదయాత్రకు సంఘీభావం తెలపడంతో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓబులు హర్షం వ్యక్తం చేశారు. శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలోని వివిధ నియోజకవర్గాల్లో వివిధ ఫేసులలో పనిచేస్తున్న కార్మికులకు నెలల తరబడి వేతనం, పీఎఫ్ ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని వాపోయారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లో పనిచేసే కార్మికులకు పాక్షికంగా కొంత వేతనం ఇచ్చారే తప్ప ఎక్కడా న్యాయం జరగలేదన్నారు. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ వేతనాలు ఇచ్చామని చేసిన ప్రకటన పూర్తి అవాస్తవమన్నారు. ఏయే పరిధిలో పనిచేసే కార్మికులకు ఎన్నినెలల వేతనం, ఎన్నినెలల పిఎఫ్ ఇవ్వాలనే విషయాన్ని వివరించి చెప్పారు. రెండు సార్లు కలెక్టర్లతో చర్చలు జరిగాయని , రెండోసారి ఎమ్మెల్యే సురేంద్రబాబు, విప్ కాలవ శ్రీనివాసులు చర్చలో వున్నారని అన్నారు. లక్షలకోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం కూలీ వేతనంతో పనిచేసే కార్మికులకు నెలనెల వేతనం ఇవ్వకపోతే వారి కనీస అవసరాలు ఎలా తీరుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలు,ఎమ్మెల్సీలు, అధికారులు నెలనెల వేతనాలు తీసుకుంటున్నారా లేదా అని నిలదీశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు, ఒక విప్ ఒక్కొక్కరు కోటి రూపాయాలు ఇచ్చినా కార్మికుల బకాయి వేతనాలకు సరిపోతుందన్నారు. అనంతరం రైతు సంఘం నాయకుడు బీహెచ్‌రాయుడు, సీపీఎం పట్టణ నాయకుడు రంగనాథ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్చుత్ ప్రసాద్, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం యూనియన్ నాయకులు వన్నూర్‌స్వామి, సతీష్, రాము, వైసిపి ట్రేడ్‌యూనియన్ నాయకులు ప్రకాష్ తదితరులతో కలిసి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు.

దేశవ్యాప్త బంద్‌కు సహకరించండి

ప్రజాశక్తి-పరిగి

ఈ నెల 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ట్రెండ్ యూనియన్ చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరుతూ సిఐటియు నాయకులు బుధవారం పరిగి మండలంలోని గార్మెంట్స్ యాజమాన్యానికి బంద్ నోటీసులు అందించారు. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, గార్మెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు , పీఎఫ్, ఈఎస్ఐ బోనస్ 8 గంటల పని విధానం తదితర డిమాండ్లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జెడ్పీ శ్రీనివాసులతో పాటు మండల కార్యదర్శి శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : కార్మికుల డిమాండ్ల సాధన కొరకు ఈ నెల 9వ తేదీన చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెకు సహకారం అందించాలని సిఐటియు పట్టణ కన్వీనర్ రాము నాయకులతో కలిసి వివిధ పరిశ్రమల యాజమాన్యాలను కోరారు. బుధవారం హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోళాపురం పారిశ్రామిక వాడలలో వివిధ పరిశ్రమల యాజమాన్యాలకు కార్మికులతో కలిసి సమ్మె నోటీసులను అందించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతు హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోళాపురం పారిశ్రామిక వాడలో ఉన్నా పరిశ్రమ నిర్వహకులు కార్మిక చట్టాలను ఏ మాత్రం పాటించడం లేదన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లకు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 9వ తేదిన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కో కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : కార్మికుల సమస్యల పరిష్కారానికై జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలనిసిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, రమణ కోరారు. ఈ మేరకు వారు దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన పోస్టర్లను బుధవారం విడుదల చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశంలో ఉన్న ఎనిమిది గంటల పని విధానం రద్దుచేసి 10 ,12 గంటలుగా మార్చి మహిళలు రాత్రిపూట కూడా పనులు చేయాలని దుర్మార్గంగా చెబుతోందన్నారు. వీటికి రాష్ట్ర ప్రభుత్వం కూడా అనుకూలంగా రాష్ట్ర మంత్రి వర్గం లో తీర్మానం చెయ్యడం సిగ్గుచేటు అన్నారు .ఇలాంటి పరిస్థితుల్లో జులై 9వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కుల్లాయప్ప, ప్రాజెక్ట్ కార్యదర్శి రంగమ్మ, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఆశీర్వాదమ్మ, ప్రాజెక్టు కోశాధికారి కిష్టమ్మ, సెక్టర్ లీడర్లు మణిమాల, సునీత, విమలమ్మ, షమీం, ఆదిలక్ష్మి, వరలక్ష్మి, కమలమ్మ, అరుణమ్మ, పద్మావతి, లక్ష్మీదేవి,సుజాత, సరళమ్మ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఈనెల 10 జిల్లాలో నిర్వహించే ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ చేత్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ ఓ విజయ సారథితో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 10న కొత్త చెరువులో ముఖ్యమంత్రి పర్యటించే అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే ఇంకా అధికారికంగా ఉత్తర్వులు రాలేదని అయినా ముందస్తు ఏర్పాట్లు సంబంధిత అధికారులు చేపట్టాలని అన్నారు. ఈ పర్యటనకు సంబంధించి ప్రతి శాఖకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించామని ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో ప్రోటోకాల్ కు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని, భద్రత చర్యల విషయంలో పోలీస్ విభాగం పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కాన్వాయ్‌లో స్పెషలిస్ట్ వైద్యులతో పాటు అత్యవసర మందులను అంబులెన్స్ లో సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. భారికేట్లను ఆర్ అండ్ బి అధికారులు చేపట్టాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి, ధర్మవరం, కదిరి ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వైవిఎస్ శర్మ, డిపిఒ సమత, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, రవాణా శాఖ అధికారి శ్రీనివాసులు, డిఎంహెచ్ఒ ఫిరోజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

సమ్మె కాలం ఒప్పందాలను అమలు చేయాలి

ప్రజాశక్తి-హిందూపురం

సమస్యల పరిష్కారం కోరుతూ గత ప్రభుత్వ హయాంలో 17రోజుల పాటు మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా మున్సిపల్ పరిపాలన అధికారులు కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని, లేకుంటే మరో పోరాటానికి కార్మిక వర్గం సిద్ధపడుతుందని సిఐటియు పట్టణ కన్వీనర్ రాము హెచ్చరించారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన పారిశుధ్య కార్మికుల దీక్షలు బుధవారానికి 9వ రోజుకు చేరాయి. బుధవారం జరిగిన దీక్షకు సిఐటియు పట్టణ కన్వీనర్ రాము మద్దతు తెలిపి, మాట్లాడారు. గత సమ్మె సందర్భంగా ప్రభుత్వం తరపున అధికారులు చేసుకున్న మినిట్స్ ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని, స్థానిక మున్సిపాల్టీలో మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికులు, 60 సంవత్సరాలు దాటిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. హిందూపురం మున్సిపాల్టీలో పెరిగిన జనాభాకు తగ్గట్టుగా కార్మికుల సంఖ్యను పెంచాలని, పనిముట్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని కోరారు. సమస్యలు పరిష్కారం కాకుంటే భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళనకు సిద్ధపడతామని, దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ సహాయ కార్యదర్శి రామచంద్ర, నాయకులు పరమేష్, బాబయ్య, పెద్దప్పయ్య, చంద్ర, రామాంజనప్ప, వెంకటరమణ, మహిళా నాయకులు గంగ రత్న, కవితమ్మ, మహేశ్వరమ్మ, సుబ్బలమ్మ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొన్న సిఐటియు నాయకులు, పారిశుధ్య కార్మికులు

‘బత్తల’ ఇంట్లో అర్ధరాత్రి దాకా కొనసాగిన సిబిఐ సోదాలు

ఢిల్లీలో విచారణకు రావాలని నోటీసు అందజేత

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరిలో వైసీపీ నేత డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఇంట్లో సిబిఐ అధికారులు మంగళవారం అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగించారు. మెడికల్ కాలేజీలకు బి- పర్మిషన్ పేరిట డబ్బులు తీసుకున్నారన్న ఆరోపణలతో డాక్టర్ బత్తల హరిప్రసాద్ పై ఢిల్లీలో సిబిఐ కేసు నమోదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా మెడికల్ సీట్ల అవకతవకలలో ప్రమేయంపై సిబిఐ అధికారులు విచారణ చేసినట్లు తెలుస్తోంది. మంగళవారం రాత్రి 8 గంటలకు ఇంటికి చేరుకున్న సిబిఐ అధికారులు అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగించారు. సోదాల సమయంలో బత్తల హరిప్రసాద్ అందుబాటులో లేకపోవడంతో. ఈనెల 3న గురువారం ఢిల్లీకి విచారణకు రమ్మని కుటుంబ సభ్యులకు సిబిఐ అధికారులు నోటీసు అందజేసినట్లు తెలుస్తోంది.

ఉనికి కోసమే హరీష్‌రావు పాట్లు

రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అనంతపురం

బిఆర్ఎస్‌లో ఉనికి కోసమే హరీష్ రావు బనకచెర్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. కూడేరులో జరిగిన ప్రభుత్వ కార్యాలయంలో పాల్గొన్న సందర్భంలో తనతో కలసి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. బనకచెర్ల వలన ఎవరికి నష్టం లేదని తెలిపారు. గతంలో కె.చంద్రశేఖర్‌రావు, జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రులుగానున్న సమయంలోనూ దీనిపై రెండు రాష్ట్రాలు కలసి పనిచేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఇప్పుడు మాత్రం హరీష్‌రావు దాని వలన నష్టం జరుగుతుందని ప్రజల్లో అపోహలు కల్పించి తన ఉనికిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ విషయంలో కెటిఆర్ ఇంత వరకు ఏమి మాట్లాడలేదన్న విషయం గ్రహించాలని చెప్పారు. వృధాగా సముద్రంలో పోతున్న నీళ్లనే ఆంధ్రప్రదేశ్ వాడుకుంటుందని పేర్కొన్నారు.

మహిళాభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సవిత

ప్రజాశక్తి-పెనుకొండ

మహిళాభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెలుగు పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలు ప్రజలకు చేరేలా చూడాలని ఆదేశించారు. క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ పారిశ్రామికవేత్త గా తయారయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. వెలుగు ఆవిర్భావించి 25 ఏళ్లు పూర్తైన సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీడీ నరసయ్య ,పద్మావతి ,రవిచంద్ర 5 మండలాలకు చెందిన ఏపీఎంలు మహిళ సమాఖ్య లీడర్లు, ,వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

హామీల అమలులో ‘కూటమి’ విఫలం

క్యూఆర్ స్కాన్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీమంత్రి ఉషశ్రీ చరణ్, తదితరులు

‘రీ కాల్ చంద్రబాబు’లో వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

ప్రజాశక్తి - సోమందేపల్లి

హామీల అమలులో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీమంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ విమర్శించారు. వైసిపి ఆధ్వర్యంలో సోమందేపల్లి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన రీ కాల్ చంద్రబాబు అనే కార్యక్రమంలో ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు. ఆమెతో పాటు వైసిపి మండల కన్వీనర్ గజేంద్ర, జెడ్పిటిసి డిసి అశోక్, పట్టణ అధ్యక్షుడు గోవిందమ్మగారి శ్రీనివాసుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో కూటమి ప్రభుత్వం పై నిరసన తెలియజేస్తు ఫ్ల కార్డులు ప్రదర్శించారు. అనంతరం ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో విఫలమయ్యారన్నారు.ఉచిత బస్సు, నిరుద్యోగభృతి, ప్రతి ఆడపిల్లకు రూ.1500 ఇలా ఎన్నో పథకాలు అమలు చేయడంలో చంద్రబాబు విఫలమయ్యారన్నారు. తల్లికి వందనం కూడా చాలామందికి డబ్బులు జమ కాక బ్యాంకుల చుట్టూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ల హామీ ఎవరికి డబ్బులు పడ్డాయో లేదో అని అర్థం కాక ప్రజలు లబోదిబోమంటున్నారని ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు వెంటనే క్యూఆర్ కోడ్ ద్వారా రీ కాల్ చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో నిరసనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల వైసీపీ కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, జడ్పిటిసి అశోక్, ఉపసర్పంచి వేణు, డిసి మారుతి, గుడిపల్లి కళ్యాణ్, సూర్య ప్రతాపరెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, గట్ట మంజు, మాజీ డీలర్ రామాంజనేయులు, మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు తదితరులతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మామిడి చెట్లు నరికివేత

ప్రజాశక్తి పుట్టపర్తి క్రైమ్

గుర్తుతెలియని వ్యక్తులు తన పొలంలోని మామిడి చెట్లు నరికి వేసినట్లు మండల పరిధిలోని వెంగళమ్మ చెరువుకు చెందిన రైతు వీర నారాయణ వాపోయాడు. మంగళవారం రాత్రి 70 మామిడి చెట్లను నరికి వేశారన్నారు. తనకున్న ఐదు ఎకరాలలో మామిడి చెట్లు పెట్టి మూడేళ్లు అవుతోందని ఇంకా ఏడాది ఉంటే కాపునకు వచ్చేవని రైతు చెప్పారు. తనకు జరిగిన అన్యాయంపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. రెండు సంవత్సరాల క్రితం కూడా 30 చెట్లను కొందరు నరికి వేశారన్నారు. అప్పుడు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. అప్పుడే పోలీసులు చర్యలు చేపట్టి ఉంటే ఈరోజు నష్టం జరిగేది కాదన్నారు. గ్రామంలోని రాము, లింగప్ప, లక్ష్మీనారాయణ అనే వ్యక్తులపై తనకు అనుమానం ఉందని రైతు తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు కేసు నమోదు చేసుకుని దోషులను కఠినంగా శిక్షించాలని జరిగిన నష్టానికి ప్రభుత్వం తగిన సహాయం అందించాలని బాధితుడు కోరాడు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ద్విచక్ర వాహనాల ప్రారంభంలో ఎస్పీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ట్రాఫిక్ నియంత్రణ కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన నూతన వాహనాలను శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో 1 బుల్లెట్ వాహనం, 15 - అపాచి వాహనాలు,5 శక్తి వాహనాలను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి.రత్న బుధవారం ప్రారంభించారు. వీటిని డ్రైవ్ చేసే సిబ్బందికి హెల్మెట్ తో పాటు ఈ వాహనాలకు సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, క్రౌడ్ కంట్రోల్ చేయడానికి అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారని ఎస్పీ చెప్పారు. జిల్లాలోని 3, సబ్ డివిజన్లు హిందూపురం , ధర్మవరం ,పుట్టపర్తి సబ్ డివిజన్లకు ఈ వాహనాలు కేటాయిస్తున్నామన్నారు. శాంతి భద్రతల సమస్యలు లేదా అవాంఛనీయ ఘటనలు తలెత్తినప్పుడు ట్రాఫిక్ స్తంభించిన సమయాలలో క్లియర్ చేయడానికి ఈ టూవీలర్లు ద్వారా వేగంగా చేరుకొని పరిస్థితులను అదుపు చేయడానికి ఇవి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, విజయ్ కుమార్ , నరసింగప్ప, శివ నారాయణస్వామి, ఆదినారాయణ, హేమంత్ కుమార్, కెవి మహేష్, ఆర్ఐ లు వలి, మహేష్, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న ఎస్పీ రత్న

నిండుకుండలా ఉన్న తుంగభద్ర జలాశయం, (ఇన్‌సెట్‌లో) రెండు గేట్ల ద్వారా కిందికి వెళ్తున్న నీరు

తుంగభద్ర జలాశయానికి పోటెత్తిన వరద

ప్రజాశక్తి-బొమ్మనహాల్

జిల్లాకు వరప్రధాయినిగా ఉన్న తుంగభద్ర జలాశయానికి వరద పోటెత్తుతోంది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో తుంగభద్ర జలాశయానికి 32,722 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం జలాశయంలో 76.912 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. దీంతో రెండు షెటర్ల ద్వారా వెయ్యి క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నట్లు జలాశయం అధికారులు తెలిపారు. భారీగా నీరు వచ్చి చేరుతుండటంతో జలాశయం నిండుకుండలా ఉంది.

ముందుకు సాగని గృహ నిర్మాణాలు

పెనుకొండలోని జగనన్న కాలనీ

ప్రజాశక్తి-పెనుకొండ

ఆగిపోయిన గృహ నిర్మాణాలను పూర్తి చేయించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. ఎస్టీ, ఎస్సీ, బిసిలకు అదనపు సాయం చేసిన చేయూతనందిస్తున్న లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వం, జిల్లా అధికారులు విధిస్తున్న లక్ష్యాలను పూర్తి చేసే అవకాశం లేక క్షేత్రస్థాయి సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు. గత ప్రభుత్వం హయాంలో ఒక్కో గృహ నిర్మాణానికి ఇచ్చిన రూ.1.80 లక్షలకు అదనంగా రూ.50వేలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నా గృహ నిర్మాణాలపై లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు.

గత ప్రభుత్వంలో గృహ నిర్మాణ పథకంలో భాగంగా ప్రారంభించిన ఇంటి నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయి. పెనుకొండ నియోజకవర్గంలో దాదాపు2376 ఇళ్లు, మడకశిర నియోజకవర్గంలో 265 ఇళ్లు అసంపూర్తిగా నిలిచిపోయాయి. అదేవిధంగా పెనుకొండ అర్బన్ లో 1004 ఇళ్లు మంజూరు కాగా 573 ఇళ్లు పూర్తి అయ్యాయి. మడకశిర అర్బన్ లో 947 గృహాలు మంజూరు కాగా అందులో 709 ఇళ్లు పూర్తి అయ్యాయి.

గడువు ముగిసిన పూర్తి కానీ లక్ష్యం

వివిధ దశల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖకు లక్ష్యం విధించింది. అందులో భాగంగా జనవరి నుంచి జూన్ వరకూ రెండు దఫాలుగా గడువు విధించి నిర్మాణాలను పూర్తి చేయడానికి లక్ష్యాలను విధించింది. ప్రతిసారి 500 ఇళ్లు పూర్తి చేయాలని చెప్పింది. జూన్ నెలాఖరుకు పెనుకొండ నియోజకవర్గంలో కనీసం 500 ఇళ్లను పూర్తి చేయించాలంటూ మూడో టార్గెట్‌ను విధించారు. ఇప్పటి వరకు 60 శాతం గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయి. ఇల్లు నిర్మాణాలు చేయకపోతే ఇళ్లను రద్దు చేస్తామని. అధికారులు హెచ్చరించినా లబ్ధిదారుల నుంచి స్పందన కరువైంది.

2014-19 మధ్య కాలంలో నిర్మించిన ఇళ్లకు జగన్ ప్రభుత్వం బిల్లులను చెల్లించకుండా ఆపేసింది. జగనన్న కాలనీలకు మాత్రమే బిల్లులు చెల్లించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా గృహ నిర్మాణ లబ్ధిదారులకు దాదాపు రూ.900 కోట్ల బిల్లులు బకాయి పడ్డాయి. ఇందులో నియోజక వర్గంలోనే దాదాపు రూ.6 కోట్ల మేర బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఆ బిల్లు లను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసే పనిలో పడింది. గత టీడీపీ హయాంలోని బిల్లులే కాకుండా, జగనన్న లే-ఔట్ల బిల్లులను కూడా చెల్లిస్తూ వాటిని పూర్తి చేసుకోవాలని చెబుతోంది.

వివిధ దశల్లో గృహ నిర్మాణాలు ఆగిపోయి ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందిపడుతున్న ఎస్సీ, ఎస్టీ,బీసీలకు ప్రభుత్వం అదనంగా ఆర్థిక సాయం అందిస్తోంది. ఎస్సీ బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75 వేలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి ప్రభుత్వం జమ చేసింది. పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 592 మంది, మడకశిర అర్బన్ 94 మంది ఎస్సీ బీసీ ఎస్టీల బ్యాంకు ఖాతాలో నగదు జమైనట్లు అధికారులు తెలిపారు. నగదు జమైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో గృహ నిర్మాణ శాఖ సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు. గృహ నిర్మాణాలు చేసుకోకపోతే ప్రభుత్వం అందించిన అదనపు ఆర్థిక సాయాన్ని తిరిగి వెనక్కు ఇవాలని లబ్ధిదారులకు నోటీసులన అందజేస్తున్నారు.

గడువు ముగిసినా పూర్తి కాని లక్ష్యం
డిసెంబర్ వరకూ గడువు పొడిగించిన ప్రభుత్వం

మరోసారి గడువు పొడిచినందుకు ప్రభుత్వం

రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల ఇళ్లను జూన్ నెలకు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం విధించింది. ప్రస్తుతం ఎక్కడ కూడా వందశాతం గృహ నిర్మాణాలు పూర్తి కాలేదు. దీంతో డిసెంబర్ నెలాఖరుకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడానికి మరో మారు ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. దీంతో అధికారులు లబ్ధిదారులతో చర్చించి నిర్మాణాలు పూర్తిచేసుకునేందుకు అవగాహన కల్పించే పనిలో పడ్డారు.

స్థలం లేకున్నా రుణభారం

గత ప్రభుత్వంలో హౌసింగ్ స్కీంను రూ.2.5 లక్షల నుంచి రూ.1.8 లక్షలకు కుదించిన విషయం తెలిసిందే. దీంతో హౌసింగ్ లబ్ధిదారులు నిరుత్సాహపడ్డారు. పేదల స్థలాల్లో రియల్ వ్యాపారులు గద్దల్లా వాలి పోయారు. ఇళ్లను నిర్మించుకోవడానికి ముందుకురాని లబ్ధిదారులను కలసి 'అమ్ము కోండి, లేదంటే స్థలాలు కూడా మీకు మిగలవు' అంటూ ఉచిత సలహా లిచ్చి లబ్ధిదారులను భయాందోళనలకు గురి చేశారు. స్థలం ఉన్న ప్రదేశాన్ని బట్టి రూ.1లక్ష నుంచి రూ.1.50 లక్షలకు రేటు కుదిర్చి అమ్మేలా చేశారు. స్థలం అమ్మిన తర్వాత లబ్ధిదారుల అకౌంటులో పడే హౌసింగ్ డబ్బుతో వారికి సంబంధం లేదని, ఆ డబ్బును తమకు ఇచ్చేయాలంటూ ముందే కండిషన్ పెట్టి దందా నడిపారు. లబ్ధిదారుల పేర్లపై హౌసింగ్ రుణం మంజూరు చేయించి, బేస్మెంట్ల వరకూ నిర్మించి ఇతరులకు అమ్మేశారు. దీంతో హౌసింగ్ రుణాలు అసలు లబ్ధిదారుల పేర్లపై ఉండగా స్థలాలు వేరొకరి చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఈ కారణంగా లబ్ధిదారులుగానీ, స్థలాలను కొన్నవారుగానీ ఇంటిని పూర్తి చేసుకో లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ స్థలాలపై హౌసింగ్ రుణాలు పునాది స్థాయి వరకూ డ్రా అయినందున రికార్డుల్లో ఆ గృహాలు శాశ్వతంగా అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఈ అసంపూర్తి ఇళ్లను ఎలా పూర్తి చేయించాలో తెలియక హౌసింగ్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేస్తాం: హౌసింగ్ డీఈ శివ కుమార్ నాయక్

ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేస్తామని హౌసింగ్ డిఇ శివకుమార్ నాయక్ తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ లోపు హౌసింగ్ నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం పేర్కొందని వివరించారు. ఇప్పటికే 60 శాతం గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయని వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

రెండు గ్రూపుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి తాడిమర్రి

అదానీ కంపెనీ చేపట్టిన నిర్మాణ పనుల్లో భాగంగా కేబుల్ నిర్మాణ పనుల కోసం రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణకు సంబంధించిన వివరాలను ఎస్ఐ కృష్ణవేణి యాదవ్ వివరించారు. మండల పరిధిలోని దాడితోట గ్రామ సమీపంలోని డాబాలో మంగళవారం రోజున సాయంత్రం జరిగిన ఘర్షణ ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. విచారణ అనంతరం మరో నలుగురిపై కూడా కేసు నమోదు చేసే అవకాశం ఉందన్నారు. ఈ ఘర్షణలో తీవ్ర గాయాలు పాలైన అశోక్ చౌదరి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారన్నారు.

వ్యక్తిపై హత్యాయత్నం

ప్రజాశక్తి - నంబులపూలకుంట

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం ఓ వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది. స్వగ్రామానికి వెళుతున్న నరసింహులు అనే వ్యక్తిని రవీంద్రారెడ్డి మద్యం మత్తులో బ్లేడుతో గాయపరిచాడు. మండల పరిధిలోని నల్లగుట్టపల్లికి చెందిన నరసింహులు, చీమల వాడపల్లికి చెందిన రవీంద్రారెడ్డికి మద్య వ్యాపారంలో తేడాలు రావడంతో గొడవ జరిగింది. ఈసందర్భంగా మద్యం మత్తులో ఉన్న రవీంద్రారెడ్డి బ్లేడుతో నరసింహులు గొంతు వద్ద గాయపరిచాడు. ఆసమయంలో అక్కడే ఉన్న మహిళాపోలీసు విమల సమాచారంతో రవీంద్రారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గాయపడిన నరసింహులును మెరుగైన వైద్యానికి రాయచోటికి ప్రయివేటు వాహనంలో తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

13 మంది బైండోవర్

ప్రజాశక్తి - గాండ్లపెంట

మొహరం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా కటారుపల్లి, జీన్లకుంట కు సంబంధించిన 13 మందిని స్థానిక తహశీల్దార్ బి. బాబురావు ఎదుట బైండోర్ చేసినట్లు జమేదార్ గంగాధర్ తెలిపారు

మహిళ అదృశ్యం

ప్రజాశక్తి తనకల్లు

మండలంలోని పూలకుంటపల్లికి చెందిన మహిళ మల్లేశ్వరి కన్పించడం లేదని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్లీశ్వరి కి నాలుగు సంవత్సరాల క్రితం కర్నాటక రాష్ట్రం, చింతామణి తాలూకాలోని బిజీగనహళ్లి గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశామని ఆమె కుటుంబసభ్యులు తెలిపారు. ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడన్నారు. ఈ నేపథ్యంలో మల్లీశ్వరి మే 30న పుట్టినిల్లు అయిన పూలకుంటపల్లికి వచ్చిందన్నారు. అనంతరం జూన్ 12న ఆసుపత్రిలో చూపించుకోవాలని చెప్పి మొలకలచెరువుకి వెళ్లిందని అప్పటినుంచి తిరిగి ఇంటికి రాలేదన్నారు. ఆమె కోసం బంధువులు చుట్టుపక్కల ప్రదేశాల్లో విచారించగా ఆచూకీ లభించలేదన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆమె తల్లి రమాదేవి తెలిపారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపీ తెలిపారు.

ప్లాస్టిక్ రహిత బ్యాగులు ఆవిష్కరణ

ప్రజాశక్తి - కదిరి టౌన్

సమిష్టి కృషితో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా పంచాయతీ అధికారి వై సమత అన్నారు. హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో బుధవారం పుట్టపర్తి పంచాయతీరాజ్ కార్యాలయంలో ప్లాస్టిక్ రహిత బ్యాగులను జిల్లా పంచాయతీ అధికారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమత మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత బ్యాగులను పంపిణీ చేస్తున్న హార్ట్ టు హెల్ప్ అధ్యక్షులు మూడే రవి నాయక్ ను అభినందించారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్బంగా బుధవారం ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రొహిబిషన్ మరియు ఎక్సజ్ ఇన్స్పెక్టర్ చంద్రకళ తమ సిబ్బందితో కలిసి విద్యార్థుల లో మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే దుష్పరిణామాలు, కలిగే నష్టాల గురించి వివరించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామి అవుతానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సజ్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ టీచర్‌కు సన్మానం

ప్రజాశక్తి - మడకశిర రూరల్

మండలంలోని వద్రపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సుజాత రెడ్డి ఇటీవలే బదిలీపై వెళ్లారు వారిని బుధవారం వద్రపాలెం గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు పలువురు మాట్లాడుతూ వారు పాఠశాలలో పనిచేస్తున్నప్పుడు పాఠశాల విద్యా ప్రమాణాలు పెంచి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు వారు పాఠశాల విద్యార్థులను అభివద్ధి చేయడానికి ఎంతో కషి చేశానన్నారు ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పంటల బీమా చేసుకోండి

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండలంలోని రైతులు తాము సాగు చేసిన పంటలకు తప్పనిసరిగా సకాలంలో పంటల బీమా చేసుకొని ప్రభుత్వం అందించే పంట బీమా ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజయభారతి పేర్కొన్నారు. బుధవారం చాలాకూరు, కేతగాని చెరువు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అలేఖ్య టిడిపి నాయకులు లోకేంద్ర, మాజీ సర్పంచి రామాంజి, అశోక్, సర్పంచి లలిత లక్ష్మి నరసప్ప, విఎఎ గౌరీదేవి, విఎఎస్ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్ తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE, ANANTHAPURAMU
E.P. No.808/2024 in A.C.P. (CNICA-FIVE-STAR) No: 144/2023

Between:
M/S. Five Star Business Finance Limited, Anantapur Represented by its Authorized Signatory.G.Giddaiah, Kurnool ...Petitioner/ D.Hr

V/S

1.S.Mahaboob Basha
2.B.Reshma ...Respondants / J.Drs

J.Dr1 and 2 కు Order 21 Rule 64 and 66 CPC Notice

To,
J.Dr 1:S.Mahaboob Basha S/O S.Ameer Saab,, business, D.No. 10-300-18, Jardamanu Street, Kadiri, Anantapur District, Now at Sri Sathyasai District -515591.
J.Dr 2:B.Reshma W/O S.Mahaboob Basha, D.No.10-300-18, Jardamanu Street, Kadiri, Anantapur District, Now at Sri Sathyasai District

డిక్రీహోల్డరుకు రావలసిన ఇ.పి.మొత్తము వసూలు చేయటకు గాను ఇ.పి.లోని షెడ్యూలు ఆస్తిని జప్తు చేసి యున్నారు.సదరు ఇ.పి.వేలము షరతులు నిర్ణయించుటకు మీ యొక్క హాజరు నిమిత్తం 16-07-2025 తేదిన వాయిదా వేసినారు. అందుకు మీకు అక్షేపణలున్న యెడల సదరి దినం ఉదయం 10:30 గం॥లకు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టుయందు హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షము నందు పై అర్జీని విచారించి తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
M.SURESH KUMAR, Advocate,
Ananthapuram. Cell: 9441168233

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరిద్దాం

పోస్టర్లు విడుదల చేస్తున్న పరిటాల శ్రీరామ్, తదితరులు

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర

ప్రజాశక్తి - గోరంట్ల

కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు వివరిద్దామని మంత్రి సవిత పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని గోరంట్ల మండలం వానవోలు పంచాయతీ కొలింపల్లి గ్రామంలో మంత్రి సవిత బుధవారం ప్రారంభించారు.ఈ సందర్బంగా మంత్రి సవిత గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మాజీ కన్వీనర్ సోమశేఖర్ నాయకులు నరేష్ ఉత్తమ రెడ్డి పచ్చ అశోక్ రామచంద్ర రెడ్డి శ్రీనివాసులుక్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : మండల పరిధిలోని గౌడనహల్లి పంచాయతీలో బుధవారం నిర్వహించిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసు కుని కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ క ల్లుమరి నాగరాజు క్లస్టర్ కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన బుధవారం ధర్మవరంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంపై పట్టణం లోని శ్రీమారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, పట్టణ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఏడాదిలో కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకు వెళ్లి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో బూత్ ఇన్ ఛార్జిలది చాలా కీలక పాత్ర అన్నారు. కేవలం చేసింది చెప్పడమే కాకుండా రానున్న నాలుగేళ్లలో ఏం చేస్తామో కూడా వివరించాలన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని పట్టణంలోని 17వ వార్డులో పరిటాల శ్రీరామ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, సందా రాఘవ, మహేష్ చౌదరి, నాగూర్ హుస్సేన్, మాధవరెడ్డి, బీమినేని ప్రసాద్ నాయుడు కాటమయ్య, రహీం బాషా బాబు ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణం, రూరల్ మండలంలో మున్సిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు అంజినప్ప, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, సీనియర్ నాయకులు నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ అనీల్ కుమార్, ఆర్ఎంఎస్ షఫీవుల్లా, బేవినహళ్లి ఆనంద్, లీగల్ సెల్ అధ్యక్షులు శివ శంకర్, మండల కన్వీనర్ రాము, అంజాద్, మంగేష్ తో పాటు పలువురు కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నంబులపూలకుంట : మండల పరిధిలోని గౌనుపల్లి పంచాయతీలోని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మన ఇంటికి మన ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్బంగా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దేవేంద్ర గౌడ్ ఎంపీడీవో పార్థసారథి ఏవో లోకేశ్వర్ రెడ్డి టిడిపి మండలకన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు సర్పంచ్ శ్రీరాములు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అమడగూరు : మండలంలోని కసముద్రం పంచాయతీలో మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆమె ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత

బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - గోరంట్ల

మండలంలోని బూదిలి గ్రామ సమీపాన ఉన్న చిత్రావతి నదిపై రూ. 8 .50 కోట్లతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత బుధవారం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత చిత్రావతి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం నేడు బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్నామన్నారు ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. బూదిలి వద్ద చిత్రావతి నదిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే 20 గ్రామాలకు సౌకర్యం ఉంటుందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం 2027 నాటికి పూర్తి చేస్తామన్నారు. బూదిలి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాన్ని రూ. 20 లక్షలతో చేపట్టడానికి ప్రతిపాదనలు పంపామన్నారు. బూదిలి నుండి గంగాదేవి పల్లికి వెళ్లే రహదారికి కంకర వేశారు దీనివలన గ్రామస్తులు ప్రయాణించడానికి ఇబ్బందిగా ఉందని బీటీ రోడ్డు వేయాలని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గంగాదేపల్లికి రోడ్డు నిర్మాణానికి త్వరలో నిధులు కేటాయించి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ నరసింహారావు, కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, వేణు రాయల్, నరేష్, జయరాం, ఎంపిటిసి మంజునాథ్, ప్రభు, శంకర్, బాలాజీ, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సమిష్టిగా పనిచేద్దాం

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం మండల అభివృద్ధికి అధికారులందరూ సమిష్టిగా పనిచేద్దామని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అధ్యక్షతన బుధవారం మండల కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏఈ(ఇరిగేషన్), ఏఈ ఆర్ డబ్ల్యు ఎస్ అండ్ ఎస్, ఏపీఓ (ఎన్ ఆర్ ఈ జిఎస్), గ్రేడ్-2 నుండి గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు ఇంజినీరింగ్ అసిస్టెంటతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలో నెకలొన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో పాత ట్యాంకులు , ఫీడర్ కాలువల పునరుద్ధరణపై ఏ ఈఇరిగేషన్ బ్లూప్రింట్ సమర్పించింది. సంబంధిత పనులను ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా చేపట్టేందుకు ఏపీవోతో సమన్వయం చేయాలని తెలిపారు. మండలంలోని లింక్ రోడ్ల స్థితిపై సమగ్ర సమీక్ష జరిపి, అవసరమైన మరమ్మతులపై దష్టి సారించాలని సూచించారు.

ప్రతి పిహెచ్‌సిలో కాన్పులు నిర్వహించాలి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - మడకశిర రూరల్

ప్రతి పిహెచ్‌సిలో కాన్పులు జరిగేలా చూడాలని డిఎంహెచ్ఒ ఫిరోజ్‌బేగం సూచించారు. డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మడకశిర అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధి కారులకు, సూపర్ వైజర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మంజువాణి , డాక్టర్ నాగేందర్ నాయక్, డిపిఎంఒ నాగేంద్రనాయక్ హాజరయ్యారు ఈ సందర్బంగా డిఎంఅండ్‌హెచ్ఒ మాట్లాడుతూ గర్భిణులకు ఆరోగ్య పరీక్షల గురించి, చిన్న పిల్లల వ్యాధినిరోధక టీకాలు వందశాతం అందించుట తదితర అంశాలపై పలు సూచనలు చేశారు.కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేలా చూడాలన్నారు. ఆ మేరకు అవగాహన కల్పించారు. అసిస్టెంట్ మలేరియా సబ్‌యూనియన్ అధికారి లక్ష్మీనాయక్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈసందర్భంగా వైద్య ఆరోగ్య శాఖలో అన్ని కార్యక్రమాల గురించి వీడియో ద్వారా వివరించారు. ఈసమావేశంలో డాక్టర్ నాగేందర్ నాయక్‌చ డిపిహెచ్ఎన్ఒ వీరమ్మ , ఎస్ఒ కళాధర్ , మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా , మడకశిర తాలూకా వైద్యాధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

మత విద్వేషాలకు ఆజ్యం పోస్తున్న జగన్
ఎమ్మెల్యే కందికుంట

ప్రజాశక్తి - కదిరి టౌన్

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుల, మత విద్వేషాలకు ఆజ్యం పోస్తున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో బుధవారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వ పనితీరును వివరించారు. ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ జగన్ ట్వీట్ లు పెట్టుకొని స్వీట్లు తినాల్సిందేనని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి కులాలు మతాలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. సైకో బ్యాచ్ ను వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెంచి పోషిస్తున్నారన్నారు. యోజవర్గంలో పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కదిరిలో వైసిపి నేతలపై సిబిఐ సోదాలు చేస్తున్నారంటే వారి పనితీరు ఎలాంటిదో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల డీలర్లకు ఈ పాస్ యంత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం ఎన్జీవో హోంలో ధర్మవరం వ్యవసాయ సబ్ డివిజన్ కి సంబంధించిన ఎరువుల డీలర్లకు బుధవారం ఏ డి ఏ లక్ష్మానాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరమాండర్ ఇంటర్నేషనల్ కంపెనీకి సంబంధించిన మేనేజర్ ,మార్కెటింగ్, అగ్రానమిస్టులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎరువుల డీలర్లకు ఈ పాస్ యంత్రాలను పంపిణీ చేశారు. డీలర్లు ఎరువుల విక్రయాలు ఈపాస్‌లో ప్రతిరోజు నమోదు చేయాలని చెప్పారు. ఎడిఎ మాట్లాడుతూ డీలర్లు రైతులకు నాణ్యమైనసేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మండల వ్యవసాయ అధికారి ముస్తఫా ,కోరమండల్ మేనేజర్ (మార్కెటింగ్) శివకుమార్, అగ్రానమిస్టులు వెంకటేష్ , హరికృష్ణ ,ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

కంప్యూటర్, ఆంగ్ల పరిజ్ఞానం అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ప్రగతి

ప్రజాశక్తి-హిందూపురం

రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి కనీస ఆంగ్ల, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. డిగ్రీలో చేరిన ప్రథమ సంవత్సర విద్యార్థినుల కోసం స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం, కంప్యూటర్ సైన్స్ విభాగాలు దాదాపు నెల రోజులపాటు వేరువేరుగా నిర్వహించే సర్టిఫికెట్ కోర్సులను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్చుకునే మెళకువలు, కనీస కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆంగ్ల అధ్యాపకులు రంగనాయకులు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు పార్వతి లను ప్రిన్సిపల్ అభినందించారు. 30 రోజులపాటు కొనసాగే రెండు సర్టిఫికెట్ కోర్సులను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.శ్రీధర్, అధ్యాపకులు డా. ప్రకాష్ రావు, భోజప్ప, అమరేష్, నందిని, అప్సనా భాను, ఉపేంద్ర, అనూష, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ధర్మవరం రూరల్ : డ్రగ్స్ వినియోగం విద్యార్థుల జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని, కావున విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా డ్రగ్స్‌కు తప్పనిసరిగా దూరంగా ఉన్నప్పుడే సుఖవంతమైన జీవితము లభిస్తుందని ఎక్సైజ్ చంద్రమణి తెలిపారు. బుధవారం మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని మోడల్ స్కూల్ అండ్ కాలేజ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో మాదకద్రవ్యాల వాడటం వలన కలిగే దుష్పరిణామాలు కలిగే నష్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ కూడా చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంకల్పంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు, ఉపాధ్యాయ ,అధ్యాపక, విద్యార్థులు పాల్గొన్నారు.

హెల్పర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండలంలోని చిన్నన్నపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న హెల్పర్ నంజమ్మపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు వారు సిడిపిఒకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆమె మద్యం సేవించి అంగన్వాడీ సెంటర్‌కు రావడం, పిల్లలతో పాటు లబ్ధిదారుల పట్ల దురుసుగా ప్రవర్తించడం, సహోద్యోగి పీసీ సరస్వతిపై అసభ్యంగా మాట్లాడటం జరుగుతున్నాయని ఆరోపించారు. ఆమె అలా వ్యవహరించడం వల్ల గ్రామస్తులు తమ పిల్లలను అంగన్‌వాడీకి పంపించేందుకు వెనుకంజ వేస్తున్నారని స్థానికులు వాపోయారు. ఆమె తీరుపై ఇప్పటికే పలు మార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ కార్యకర్తలు శోభ, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు అరుణ, సెక్టార్ లీడర్లు షాహిరా, లక్ష్మీనరసమ్మ, దివ్య, ముబీన, సరిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిడిపిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు